రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతాం

● రవాణా, బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

జోగుళాంబ ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్

గద్వాల/అయిజ, అక్టోబర్ 18 : ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగం గా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి తీ రుతామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొ న్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి చౌరస్తా సమీపంలో ఏర్పాటు చేసి సర్దార్ సర్వాయిపాపన్న గౌడ్ విగ్రహాన్ని గౌడ సంఘం నాయకులు, అ లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ సరితతో కలిసి ప్రారంభించారు. అనంతరం కృష్ణవేణిచౌ క్‌లో ఏర్పాటు చేసిన గ్రంథాలయ సం స్థ జిల్లా చైర్మన్ నీలి శ్రీనివాసులు ప్రమాణ స్వీకారానికి హాజరై మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ప్రతి రైతుకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నా రు. సాంకేతిక కారణాలతో కొంత మంది రైతులకు రుణమాఫీ కాలేదని ఆయన పే ర్కొన్నారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజకీయ పదవి కాదని, గ్రంథాలయంలో నిరుద్యోగుల పోటీ పరీక్షలకు అవసర మయ్యే పు స్తకాలతోపాటు మౌలిక వస తులు కల్పించాలని చైర్మన్‌కు సూచించారు. అనంతరం ప ది పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన రేఖా, మురారీలకు మంత్రి నగదు బహు మతి అందజేశారు. జోగుళాంబ అమ్మవారి మహిమల తో రాష్ట్ర ప్రజలకు ప్రజాపాలన అందించనున్నట్లు రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రజాపాలనకు శక్తి, సామర్థ్యాలు ప్రసా దించి తెలంగాణ ప్ర జలు సుఖసంతోషా లతో ఉండేలా చూడాలని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామిల ను కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. శుక్రవారం అలంపూర్ లోని జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయాలను మంత్రి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. బాలబ్రహ్మేశ్వరస్వామి ఆలయంలో గణపతి, శివుడికి అభిషేకం జోగుళాంబదేవీకి మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతిరోజూ సాయంత్రం అమ్మవా రి దర్శన అనంతరం భక్తులు సులభంగా తిరిగి వెళ్లేందుకు అలంపూర్ చౌరస్తా వరకు ఆర్టీసీ బస్సులు ప్రతి రోజూ ఏర్పాటు చే యాలని అధికారులను ఆదేశించారు. అ నంతరం పాపనాశన ఆలయాన్ని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అధికారులు, పండితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వా గతం పలి కారు. హరితహోటల్‌లో కలెక్టర్ సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు మంత్రికి పు ష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అయిజ పట్టణంలో డిగ్రీ, బాలికల జూని యర్ కళాశాల, బీసీ హాస్టళ్లు ఏర్పాటు చే యాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అ యిజ కాంగ్రెస్ నాయకులు కోరారు. శుక్ర వారం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్ర మంలో మంత్రికి వినతిపత్రం అందజేశా రు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పం దిస్తూ డిగ్రీ, బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు సహకరిస్తామని హామీ ఇచ్చి నట్లు కాంగ్రెస్ నాయకులు షేక్షావలి ఆచా రి, మధుకుమార్ తెలిపారు. కేంద్ర ప్రభు త్వం తీసుకొచ్చిన డిజిటల్ క్రాప్ సర్వే వల్ల వస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించా లని బీసీ సంక్షేమ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను జిల్లాలోని ఏఈవోలు కోరారు. అలంపూర్ జోగుళాంబ, బాలబ్ర హ్మేశ్వరస్వామి ఆలయాల దర్శనానికి వచ్చి న మంత్రికి ఏఈవోలు వినతిపత్రం అంద జేశారు. డీసీఎస్ వల్ల ఏఈవోలపై అధికభా రం పడటంతోపాటు సాంకేతిక అంశాలతో ముడిపడి ఉండడంతో సర్వే చేయడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, ప్రభు త్వం డీసీఎస్‌ను పరిష్కరించి ఏఈవోలపై భారం తగ్గించాలని మంత్రికి విజ్ఞప్తి చేశా రు. వ్యవసాయశాఖకు అదనంగా సిబ్బంది ని కేటాయించాలని కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందిస్తూ డీసీ ఎస్, సిబ్బందిని పెంచే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి చెప్పారని ఏఈవోల సంఘం జిల్లా అధ్యక్షుడు లోక రాజు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్డీ వో రాంచందర్, గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ రియాజ్, మహబూబ్‌నగర్, గద్వాల మున్సిపల్ చైర్మన్లు ఆనంద్‌గౌడ్, కేశవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ దొడ్డప్ప, కౌన్సిలర్ శంకర్, శ్రీనివాస్‌గౌడ్, ఆ నంద్‌గౌడ్, ఇస్మా యిల్, నల్లారెడ్డి, అచ్చన్నగౌడ్, ఇసాక్, బీసీ సంక్షేమశాఖ అధికారి రమేశ్‌బాబు, ఈవో పురేందర్‌కుమార్, ఏఈవోలు ఉన్నారు.

చెట్లు నరికే వారిపై చర్యలు తీసుకోవాలి

కంచుపాడులో చెట్లు నరికి వేసిన దృశ్యం

గద్వాల (ఉండవెల్లి), అక్టోబర్ 18 : మండలంలోని కంచుపాడు–ఉండవెల్లి గ్రామాల మధ్య ఉన్న బీ టీ రోడ్డు వెంట ఉన్న హరితహారం చెట్లను కొందరు అక్రమార్కులు న రికి విక్రయిస్తున్నట్లు తెలుస్తోన్నది. కేసీఆర్ ప్రభుత్వం గతంలో హరిత హారం ద్వారా విరివిగా మొక్కలు నాటగా నేడు భారీ వృక్షాలుగా రోడ్ల వెంట దర్శనం ఇస్తున్నాయి. అయి తే వీటిపై అధికారుల పర్యవేక్షణ లేకపోవ డంతో కొంతమంది అక్రమార్కులు విద్యు త్‌శాఖ అధికారులు, పంచాయతీ కార్యద ర్శుల పేరు చెప్పి నరికి కలపను ట్రాక్టర్ల ద్వారా తరలించి అమ్ముకుంటున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డుకు ఇరు వైపులా ఉన్న గ్రామానికి వచ్చే వారికి ఎంతో ఆహ్లాదకరంగా కలించేవి, ప్రస్తుతం వాటిని నరికివేయడంతో అందవిహీనంగా మారాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చెట్లు నరికి విక్రయిస్తున్న అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎల్ఆర్ఎస్‌పై అధికారుల ప్రత్యేక దృష్టి

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

గట్టు, అక్టోబర్ 18 : ఎల్ఆర్ఎస్ (లేఅ వుట్ రెగ్యులరైజేషన్ స్కీం)పై అధికారులు దృష్టి సారించారు. తాము ఖరీదు చేసుకు న్న ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు మండలంలో 710 ఎల్ఆర్ఎస్ దరఖాస్తు లు వచ్చాయి. ఈ దరఖాస్తులు ఆలూరు, ఆరగిద్ద, బలిగేర, చాగదోణ, గంగిమాన్‌దొ డ్డి, గట్టు, గొర్లఖాన్‌దొడ్డి, ఇందువాసి, మా చర్ల, మిట్టదొడ్డి, తుమ్మలచెర్వు, తుమ్మలపల్లి నుంచి మాత్రమే వచ్చాయి. బలిగేర నుంచి 394 దరఖాస్తులు, గట్టు నుంచి 161 , మాచర్ల నుంచి 89, మిట్టదొడ్డి నుంచి 34, తుమ్మలచెర్వు నుం చి 13, ఆలూరు నుంచి 5, ఆర గిద్ద నుంచి 3, చాగదోణ నుంచి 2, గంగిమాన్‌దొడ్డి నుంచి 1, గొర్లఖాన్‌దొడ్డి నుంచి 5, ఇందువాసి నుంచి 1, తుమ్మలపల్లి నుంచి 2 ఎల్ఆర్ ఎస్ దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖా స్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీల స్తున్నారు. గట్టులో వచ్చిన ఎల్ఆర్ఎస్ దర ఖాస్తులను ఏఆర్ఐ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి శివశంకర్‌లు శుక్రవారం క్షేత్రస్థా యిలో పరిశీలించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కావలెను
★ ప్రముఖ ప్రసిద్ధిగాంచిన కంపెనీలో టీమ్ లీడర్స్‌గా మహబూబ్‌నగర్ మరియు చుట్టు ప్రక్కల ప్రాంతాలలో పని చేయుటకు M/F కావలెను. అర్హత 10th ఆపై. వయస్సు: 25 ఆపై . సంప్ర। సెల్: 9393055164.
NT-MBNR

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

గ్రూప్-3 పరీక్షలు సజావుగా నిర్వహించాలి

● కలెక్టర్ సంతోష్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

గద్వాల, అక్టోబర్ 18 : తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీ స్ కమీషన్ నిర్వర్తిస్తున్న గ్రూప్–3 రాత పరీక్షలకు వి ధులు నిర్వహిస్తున్న సంబంధిత అధికారులు సమన్వ యంతో పనిచేసి పరీక్షలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంతోష్ సంబంధిత శాఖ అధి కారులకు ఆదేశించారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డి తన కా ర్యాలయం నుంచి కలెక్టర్లు, పోలీస్ అధికారులతో గ్రూ ప్–3 పరీక్షల ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లాలో పరీక్షల ఏర్పాట్లపై కలెక్టర్ సంతోష్ మాట్లాడుతూ జిల్లా నుంచి 8700 మంది అభ్యర్థులు గ్రూప్–పరీక్షకు హాజరుకానున్నార ని తెలిపారు. నవంబర్ 17, 18 తేదీల్లో జరిగే గ్రూప్–3 పరీక్షలకు జిల్లాలో 25 పరీక్షా కేంద్రాలను గుర్తించా మన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 25 మంది సీఎస్‌లు, 29 మంది అబ్జర్వర్‌లను నియమిం చినట్లు పబ్లిక్‌సర్వీస్ కమిషన్ చైర్మన్ మహేందర్‌రెడ్డికి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

ప్రపంచస్థాయిలో విజేతలను చేయాలి

కవాతు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్, అధికారులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 18 : పల్లెల్లో ఉన్న క్రీడా కారుల నైపుణ్యాలను వెలికితీసి ప్రపంచ స్థాయి విజే తలను చేసేందుకు సీఎం కప్ ఎంతో దోహదపడుతుం దని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. నవంబర్‌లో ప్రారంభంకానున్న సీఎం కప్ క్రీడా జ్యోతిని వెలిగించి జిల్లా కేంద్రంలో సంఘీభావ ర్యాలీని ప్రారంభించారు. క్రీడా జ్యోతి ఇన్‌చార్జి రత న్‌కుమార్ బోస్ నుంచి కాగడ అందుకొని ర్యాలీలో ముందుకునడిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ నవంబర్ మొదటి వారంలో సీఎం కప్ క్రీడలు ఉన్నాయని, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో నిర్వ హించడం జరుగుతుందని, జిల్లాలో విజేతలైన వారు హైదరాబాద్ రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని పేర్కొ న్నారు. విద్యార్థుల క్రీడా సామర్థ్యాన్ని వెలికితీసి ప్రపంచ విజేతలుగా నిలపాలన్నారు. అదేవిధంగా డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ క్రీడలతో శారీ రక, మానసికో ల్లాసంతోపాటు క్రీడా స్ఫూర్తి అలవర్చుతుంద న్నారు. కార్యక్ర మంలో జిల్లా యువజన సర్వీస్ శాఖ అధి కారి సుధీర్‌రెడ్డి, గోకుల్, రతన్‌కు మార్ బోస్, మధు, సురేంద ర్‌రెడ్డి ఉన్నారు.

కొనుగోలు కేంద్రాలకు సన్నద్ధం కావాలి..

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరిధా న్యాన్ని కొనుగోలు చేసేందుకు పక్కా ప్రణాళికతో సన్నద్ధం కావాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శుక్రవారం పౌరసరఫరాల శాఖ అధ్వ ర్యంలో సన్నహక సమావేశాన్ని అదనపు, రెవెన్యూ కలెక్టర్ నగేశ్ నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు, ఇతర సదుపాయాలు, వ్యవసాయ శాఖ సిబ్బందితో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చుకోవాలన్నారు. వనపర్తి జిల్లాలో 297 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 4లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు వస్తాయనన్నారు. సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి డీఎం ఇర్ఫాన్, ప్రసాదరావు, కాశీ విశ్వనాథ్, పీడీ ఉమాదేవి, జిల్లా వ్యవసాయాధికారి గోవింద్‌నాయక్, మార్కె టింగ్ శాఖ అధికారి స్వరణ్‌సింగ్, ఐకేపీ, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కట్టుబిట్టమైన చర్యలు తీసుకోవాలి..

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిం చబోయే గ్రూపు–3 పరీక్షకు జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గం గ్వార్ అన్నారు. శుక్రవారం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ చైర్మన్ మహేందర్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూపు–3 పరీక్షల నిర్వహణపై కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. న వంబర్ 17న ఉదయం, మధ్యాహ్నం, 18న ఉద యం మాత్రమే పరీక్షలు ఉంటాయని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన మౌలిక సదుపాయాలు, కట్టుదిట్ట మైన చర్యలు తీసుకోవాలన్నారు. 31 పరీక్ష కేంద్రాల్లో 8,664 మంది అభ్యర్థులు హాజరుకానున్నట్లు ఆయన చెప్పారు.

అధునిక కోర్సులను వినియోగించుకోవాలి

అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్‌లో ఆధునిక వృత్తి విద్యా కోర్సులను వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం ఐటీఐ కళాశాలలో డిమాండ్ ఉన్న వృత్తి విద్య కోర్సులల్లో ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారని అందుకు ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాల న్నారు. వనపర్తి జిల్లాలో 6 కోర్సులు ప్రవేశపెట్టామని తెలిపారు. కోర్సును బట్టి ఏడాది, రెండేళ్ల కాల పరి మితి ఉంటుందని, అక్టోబర్ 30వ తేదీలోగా ఖాళీ సీట్లను భర్తీ చేయాలని ఆయన సూచించారు. సమా వేశంలో ఐటీఐ కళాశాల ప్రిన్సిపాల్ రమేశ్‌బాబు, ట్రైనింగ్ అధికారి ఎండీ హక్ ఉన్నారు.

అందుబాటులో న్యాయ విజ్ఞాన సేవలు

పోస్టర్‌ను విడుదల చేస్తున్న అధికారులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 18 : జాతీయ న్యాయ సే వా అధికార సంస్థ టోల్ ఫ్రీ, హెల్ప్‌లైన్ నెంబర్‌ను అందుబాటులో ఉంచిందని న్యాయమూర్తి వి.రజిని తెలిపారు. శుక్రవారం కోర్టు సముదాయంలో టోల్ ఫ్రీ నెంబర్ వాల్ పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. న్యాయ సేవలు అవసరమైన వారికి ఎలాంటి కేసులు వేయడానికైనా ఉచితంగా న్యాయవాది కావాలన్నా ఆన్‌లైన్ ద్వారా https://www.nasla.gov.in/lsams వెబ్‌సైట్‌ను రూపొందించి వివరాలను నమో దు చేస్తే ఎటువంటి న్యాయ సలహాలు కానీ న్యాయ సేవలు కానీ అందుతాయన్నారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 15100కు ఫోన్ చేసి సహాయం పొందవ చ్చన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలనా గయ్య, మోహన్‌కుమార్, ఏజీపీ వెంకటరమణ తదితరులు ఉన్నారు.

చట్టాలపై అవగాహన

వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల చేయూత అనాథ ఆశ్రమంలో చట్టాలపై అవగాహన కార్యక్ర మాన్ని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఉత్తరయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులు విద్యా హక్కు చట్టం, బాలకార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ కౌన్సిల్ సభ్యు రాలు శ్రీదేవి, న్యాయవాదులు రేణుక, శోభారాణి, ప్రవీణ్‌కుమార్ ఉన్నారు.

తాసీల్దార్‌కు వినతి

గట్టు, అక్టోబర్ 18 : లింగభేదం లేకుండా రోజు కూ రూ.850చొప్పున కూలీలకు వేతనాలు చెల్లించా లని తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియ న్ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్సింహులు డిమాండ్ చేశారు. యూనియన్ ఆధ్వర్యంలో పలు సమస్యల తో కూడిన వినతిపత్రాన్ని ఆయన స్థానిక తాసీల్దార్ సరితారాణికి శుక్రవారం అందజేశారు. కార్యక్రమం లో మాజీ ఎంపీపీ విజయ్‌కుమార్, మునిచంద్రగౌడ్, ఆనంద్, కూలీలు హన్మంతు, శివరాజు, జయ ప్ప, హనుమంతు పాల్గొన్నారు.

కేంద్ర నిధులు దారి మళ్లిస్తే చర్యలు

అమరచింత, అక్టోబర్ 18 : గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పేదప్రజలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం, మహిళా సంఘాల సభ్యు లకు, ఆసరా పింఛన్లతో వివిధ వర్గాల ప్రజలకు కేం ద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుంది. క్షేత్ర స్థాయిలో పని చేసే అధికారులు అర్హులైన ప్రతి ఒక్క రికి వాటిని అందించాలని, అలాకాకుండా ఆ నిధు లను దారి మళ్లించి దుర్వినియోగం చేస్తే కఠిన చర్య లు తప్పవని ఎన్ఎల్ఎం టీం సభ్యులు ప్రొఫెసర్ ప్ర వీణ్‌పాటిల్, దేశ్‌పాండేలు హెచ్చరించారు. శుక్రవా రం మండలంలోని ఈర్లదిన్నె గ్రామ పంచాయతీ కా ర్యాలయంలో ఈజీఎస్ పీడీ నాగేంద్రం, ఏపీడీ సు ల్తాన్, డీఆర్‌డీలు ఉమ, అమరచింత ఎంపీడీవో శ్రీనివాసులుతో కలిసి ఎన్ఆర్ఈజీఎస్ పనులకు సంబంధించిన రికార్డులను, మహిళా సంఘాల స భ్యుల పని తీరును పరిశీలించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మమ్మ, మహిళా సంఘాల సభ్యు లు, ఈజీఎస్ అధికారులు ఉన్నారు.

బకాయిలు చెల్లించాలి

గద్వాలటౌన్, అక్టోబర్ 18 : షాపుల కిరాయిలు చెల్లించకుండా బకాయిలు పడిన దుకాణదారులు వెం టనే బకాయి డబ్బులను చెల్లించాలని ఆర్‌వో రాజేశ్ కోరారు. పెండింగ్ కిరాయి బకాయిలు, అస్తి పన్నుల వసూళ్లకు మున్సిపాలిటీ స్పెషల్ డ్రైవ్ చేప ట్టింది. అం దులో భాగంగా శుక్రవారం బకాయిల వసూళ్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆస్తిపన్ను రూపంలో రూ.2.10లక్షలు, దుకా ణాల కిరాయిలు రూ.2.30లక్షలు వసూలు చేసినట్లు తెలిపా రు. సకాలంలో కిరాయిలు, పన్నులు చెల్లించి మున్సిపాలిటీకి సహకరించాలని కోరారు.

బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌పై విచారణ

వడ్డేపల్లి, అక్టోబర్ 18 : శాంతినగర్ ఏపీజీవీబీ బ్యాంక్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఫీల్డ్ ఆఫీసర్ క్రాం తికుమార్ పైరవీకారులకే పనులు చేస్తున్నాడని, రైతు లకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపణలు రావడం తో శుక్రవారం అధికారులు విచారణ చేపట్టారు. వన పర్తి చీఫ్ మేనేజర్ అన్వేష్ శాంతినగర్ ఏపీజీవీబీ బ్రా చ్‌కు వచ్చి అధికారులు, బాధితులతో వివరాలు తె లుసుకున్నట్లు మేనేజర్ గురువారెడ్డి తెలిపారు.

రసాయన శాస్త్రంపై అవగాహన

వనపర్తి టౌన్, అక్టోబర్ 18 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం రసాయన శాస్త్రంపై అవగా హన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు రసా యన శాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ ఎం.ప్రవీణ్‌కుమార్ హాజరై మాట్లాడారు. రసాయన శాస్త్రం చదవడంతో ఎలాంటి ఉపాధి అవకాశాలు ఉంటాయనే అంశా లపై విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర హెచ్‌వోడీ డాక్టర్ యాదగిరిగౌడ్, విద్యార్థులు ఉన్నారు.

బీటీ రోడ్డు మరమ్మతులకు భూమిపూజ



బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే విజయుడు

మానవపాడు, అక్టోబర్ 18 : కలుకుంట్ల గ్రామం నుంచి జాతీయ ర హదారి వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు మరమ్మతు పనులకు ఎమ్మెల్యే విజ యుడు భూమిపూజ చేశారు. శుక్రవారం మండలంలోని కలుకుంట్ల నుం చి జాతీయ రహదారి వరకు రూ.3.33 కోట్లతో చేపట్టనున్న పనులకు ఎ మ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు పనులు నాణ్యతతో చేపట్టాలని, వీలైనంత త్వరగా ప్రజలకు అందుబా టులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఆంజనేయులుగౌడ్, మాజీ ఎంపీపీ అశోక్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ నాయ కులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కార్యకర్తకు అండగా ఉంటా

రాంచంద్రయ్యను పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీరం

పాన్‌గల్, అక్టోబర్ 18 : పార్టీలో పనిచేసే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెంగలాయిపల్లి మాజీ ఎంపీటీసీ రాంచంద్రయ్య ఇటీవల రోడ్డు ప్ర మా దంలో తలకు గాయమై హైదరాబాద్‌లోని సిటీ న్యూరో దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలు సుకున్నారు. ఎలాంటి ఆందోళన అవసరం లేదని మెరుగైన వైద్య చికిత్స కు సహాయ సహకారాలు అందిస్తానని బాధిత కుటుంబ సభ్యులకు భరో సా కల్పించారు.

మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

● ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి



సరళాసాగర్ ప్రాజెక్టులో చేపపిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే

మదనాపురం, అక్టోబర్ 18 : మత్స్యకారుల సంక్షే మానికి రాష్ట్ర ప్రభు త్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. శుక్రవా రం మత్స్యశాఖ ఆ ధ్వర్యంలో మండ లంలోని సరళాసా గర్ ప్రాజెక్టులో 4ల క్షల చేపపిల్లలు, కొత్తకోటలోని శంకర సముద్రంలో 2.40లక్షల చేపపిల్లలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేప పిల్లలను ఉచి తంగా ఇవ్వడంతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందన్నారు. మండలం లోని నర్సింగాపురం గ్రామానికి చెందిన కావలి చెన్నన్న జూన్ నెలలో ఉపాధిహామీ పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందాడు. ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.2లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రొసీడింగ్ కాపీని శుక్రవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్ర మంలో జిల్లా మత్స్యశాఖ అధికారి లక్ష్మప్ప, తాసీల్దార్ అబ్రహం లింకన్, ఎంపీడీవో ప్రసన్నకుమారి, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, వైస్‌చైర్మన్ తిరుపతిరెడ్డి, మాజీ చైర్మన్ వెంకట్‌నారాయణ, నాగన్నయాదవ్, జగదీశ్, సత్యశీలారెడ్డి, వేములు, రాఘవేంద్ర, కృష్ణ, రామకృష్ణ, సత్యం, రంగన్న, రాజిరెడ్డి, రాములు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, ఎంపీడీవో ప్రసన్నకుమారి, ఏపీవో బాలయ్య, సీనియర్ మేటీ నర్సింహ, నాయకులు హనుమాన్‌రావు, కొండల్ పాల్గొన్నారు.

21న హైదరాబాద్‌లో నిరసన దీక్ష

శాంతినగర్‌లో చలో హైదరాబాద్ పోస్టర్లు విడుదల

వడ్డేపల్లి, అక్టోబర్ 18 : ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని కోరుతూ ఈనెల 21న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిరసన దీక్ష నిర్వహి స్తున్నట్లు ఎంబీఎస్సీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటన్న, రాష్ట్ర కార్యదర్శి బాల రాజు కోరారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలో కార్యక్రమాని కి సంబంధించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ నిమిత్తం జస్టీస్ డాక్టర్ షమీం అక్తర్ నేతృ త్వంలో తెలంగాణ ప్రభుత్వం ఏకసభ్య కమిషన్ వేసి 60రోజుల్లోగా స మగ్ర సిఫార్సులతో నివేదిక అందజేయాలని కమిటీకి సూచించినప్పటికీ అలసత్వం వహిస్తుండడాన్ని నిరసిస్తూ శనివారం ఎస్సీ 57కులాలతో దీక్ష చేపట్టనున్నమని, కార్యక్రమానికి జిల్లా నుంచి ఎస్సీలు అధికసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీఎస్సీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రుడు, హోలియదాసరి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నాగ రాజు, పెద్దయ్య, తిక్కయ్య, నరేశ్, నర్సింహులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ల విడుదల

అయిజ, అక్టోబర్ 18 : ఎస్సీ 57 ఉపకులాల చలో హైదరాబాద్ నిర సన దీక్ష పోస్టర్లను మాదాసి, మాదారి కురువ సంఘం నాయకులు విడు దల చేశారు. శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ నెల 21న, 10 గంట లకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ దగ్గర చేపట్టనున్న నిరసన దీక్షకు మాదారి, మాదాసి కురుమలు అధిక సంఖ్యలో తరలిరావాలని సంఘం నాయకులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర